TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 76 మంగళవారం, ఏప్రిల్ 14, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మహిళా రిజర్వేషన్ల

## పేరుతో లోక్‌సభ సీట్లు పెంచాలని చూస్తున్నారు



**హైదరాబాద్ :**దేశం కొత్త చరిత్రను లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయాల్లో ఒకటిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఈ నిర్ణయం పూర్తిగా మహిళల సాధికారతకు అంకితమైందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.ప్రధాని మోదీకి సీఎం ట్వీట్రెండు వేర్వేరు అంశాలు : లోక్ సభ సీట్ల పెంపులో దక్షిణాధి రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ వృద్ధిలో ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న అంశాల ఆధారంగా సీట్ల పెంపు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రస్తుతం కేంద్రం, మహిళా రిజర్వేషన్లతో పాటు సీట్ల పెంపు చేపడుతోందని, ఈ రెండు వేర్వేరు అంశాలని రేవంత్ రెడ్డి అన్నారు.భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుంది : మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తారని కానీ లోక్ సభ సీట్ల పెంపు విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయని రేవంత్ అన్నారు. అసెంబ్లీ సీట్లలో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలుపరిస్తే దేశం మొత్తం ఆమోదిస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను అడ్డుపెట్టుకొని లోక్ సభ సీట్లను పెంపును జనాభా ప్రాతిపదికన చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ విధానం భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుందని అన్నారు. జాతీయ ప్రయోజనాలే ఏ పార్టీకైనా ముఖ్యంగా ఉండాలని తెలిపారు.సీట్లు పెంచాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది : దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక వృద్ధి ఆధారంగా సీట్ల పెంపు ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని, దీన్ని బలవంతంగా అందరిపై రుద్దకుండా ఆర్థిక వృద్ధి ఆధారంగా అనే అంశాన్ని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిశీలించాలని కోరారు.డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డికి అవగాహన లేదు : డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డికి అవగాహన లేదని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని, తాము దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియకు రెండు సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నానని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్ రెడ్డికే వదిలేస్తున్నానని వెల్లడించారు.

### భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా

# తీర్చిదిద్దడమే లక్ష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 13: ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ ఓ స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియో పాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు.ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.

## టెట్ నోటిఫికేషన్ విడుదల

Telangana State Teacher Eligibility Test

TG - TET

**హైదరాబాద్,**ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.టీజీ టెట్ పరీక్షల హాల్ టికెట్లను జూన్ మొదటి వారంలో హాల్ టికెట్లు విడుదల చేస్తారు. జూన్ 15వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ () విధానంలో నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.ఒక ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000 పరీక్షా ఫీజు స్వీకరించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రాయితీ కల్పించనున్నారు. ఇక జూలైలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.

# 21వ శతాబ్దం మహిళలదే

## కొత్త చరిత్రను లిఖించనున్నాం



**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సమర్పిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలని ఆ లేఖలో కోరారు.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

## - 48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్



**హైదరాబాద్ :**అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?కు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపారు. నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని సీతక్కతెలిపారు.టెండర్ వాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని.. తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె పేర్కొన్నారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో సీతక్క వెల్లడించారు.అసలేంటీ వివాదం : చిన్నారులకు విద్యతో పాటు, పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం రూ.44 కోట్లు వెచ్చించి సెల్‌ఫోన్లను అందించింది. గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించటంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యపాత్ర పాత్ర పోషిస్తున్నాయి. పిల్లల హాజరు, పౌష్టికాహారం అందించే వివరాలను సెల్‌ఫోన్లలో టీచర్లు ఎంటర్ చేస్తున్నారు. పోషణ్, ఎన్ఎస్‌టీఎస్ అనే యాప్‌ల ద్వారా గర్భిణుల, బాలింతల ఫేస్ రికగ్నిషన్ కోసం ఫొటో తీయాల్సి ఉంటుంది. అదేవిధంగా యుక్త వయసు పిల్లలకు పోషకాలను అందించాలనే ఉద్దేశంతో పల్లీ పట్టి అందిస్తున్నారు. ఈ వివరాలను కూడా అంగన్‌వాడీ టీచర్లు యాప్‌లో ఎంటర్ చేయాల్సి ఉంటుంది.అంగన్‌వాడీ టీచర్లకు గతంలో సెల్‌ఫోన్లు అందించగా వాటికి 5జీ స్థాయి నెట్‌వర్క్ సామర్థ్యం లేదు. దీంతో సిగ్నల్ సరిగా ఉండని ప్రాంతాల్లో టీచర్లు వాటిని ఉపయోగించటంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. పోషణ్ యాప్‌ను వినియోగించటం సెల్‌ఫోన్లతో సాధ్యపడేది కాదు. భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో సెల్‌ఫోన్లకు సిగ్నల్ సరిగా ఉండదు. ఆ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పనిచేయక పోవటంతో టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అందించిన స్మార్ట్‌ఫోన్లకు అనేక సమస్యలు ఉత్పన్నం అవటంతో వినియోగించలేదు. ఈ సమస్య కారణంగా ప్రభుత్వం అధునాతన ఫీచర్లు ఉన్న నూతన సెల్‌ఫోన్లను అందించింది. అంగన్‌వాడీ టీచర్లకు నూతన సెల్‌ఫోన్లు అందించే ప్రక్రియ మొదలైంది. సెల్‌ఫోన్ల ద్వారానే అంగన్‌వాడీ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో వాటి అవసరం ఎంతో ఉంది. అయితే సెల్?ఫోన్ల కొనుగోలు విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు.

### సమ్మెపై ఆలోచించండి..

# తొందరపడొద్దు



**హైదరాబాద్, ఏప్రిల్ 13:**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

### 50 శాతం సీట్ల పెంపుతో దక్షిణాదికి

# నష్టమేంటి



**హైదరాబాద్:** లోక్‌సభ సీట్లను రాష్ట్రాల వారీగా 50 శాతం పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమేమిటని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజల్లో లేనిపోని భయాలను సృష్టిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై నిజాలను చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడకూడదని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం అవసరమని అన్నారు. విభజన అనే అంశం కాంగ్రెస్ పార్టీ స్వభావంలోనే ఉందని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మనుషులతో కాకుండా డబ్బుతోనే సంబంధాలు ఉంటాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి, మీరు కూడా మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారా? అని ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ మధ్య తేడా ఇప్పుడు ప్రజలకు స్పష్టంగా అర్థమైందని వ్యాఖ్యానించారు.

# రియల్ టైమ్ గవర్నెన్స్‌పై

# సీఎం చంద్రబాబు సమీక్ష





**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ఫైనాన్స్, ప్లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ౨ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## అర చేతి తో సూర్యున్ని ఆపలేరు దేవా నాయక్ ను కేసులతో బెదిరించ లేరు




**దళిత రైట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ జ్ఞాన సాగర్**

లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు టీడీపీ పార్టీ ములుగు జిల్లా బాధ్యులు దరావత్ దేవా నాయక్ ను కొంత మంది రాజకీయ నాయకులు (అధికారం ఉన్నదని) నార్లాపూర్ పోలీసు స్టేషన్ లో కేసులు పెట్టి బెదిరించడాన్ని మానుకోవాలని ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందని కేసులు పెట్టి బెదించడమే పరిష్కారం కాదని భారత దేశంలో ఉరిశిక్ష వేసే కేసులేవి దేవానాయక్ పైన లేవని జ్ఞాన సాగర్ గుర్తు చేశారు ఇప్పటికైనా పార్టీములుగు జిల్లా బాధ్యులు ఈ విషయం గమనించాలని అరచేతి ని అడ్డం పెట్టుకొని సూర్యున్ని అపగ లను అని భావించడం ఎంత మూర్ఖత్వమో కేసులతో దేవా నాయక్ లాంటి మనిషిని లొంగ దీసుకుంటానని భావించడం కూడా అంతే మూర్ఖత్వం గా బావించ వలసి వస్తుంది అని జ్ఞాన సాగర్ గుర్తు చేశారు

## చీరాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న నాగారం మాజీ చైర్మన్

**- ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న చంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం ఏప్రిల్ 13:**
కీసర మండల పరిధిలోని చీరాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైభవంగా వార్షికోత్సవ వేడుకలుఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి పండితులు శాస్త్రోక్తంగా అభిషేకాలు, అలంకరణలు మరియు హోమాలను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. స్థానిక ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో చంద్రారెడ్డితో పాటు నాగారం మాజీ కౌన్సిలర్ మంద శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ నాయకులు కృష్ణ చారి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వీరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకను వీక్షించేందుకు చీరాల మరియు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోండి. ఎంపీ రేణుక చౌదరి కి విజ్ఞప్తి: కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కల్పనా చౌదరి

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



భద్రాద్రి జిల్లా పర్యటనలో ఉన్న రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షురాలు కల్పనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహన్ని రేణుక చౌదరికి అందించిన అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎంపి తో జరిపిన భేటీలో జిల్లాలో తమ ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవలు వివరించి క్షేత్ర స్థాయిలో ఉన్న పలు సమస్యలను, రేణుక చౌదరి దృష్టికి తీసుకెళ్లి గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పద్మ శ్రీ భూక్య సోమ్ లాల్ నాయక్ ను సన్మానం చేసిన మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ దంపతులు.



**హనుమకొండ జిల్లా 13 న్యూస్**
పద్మ శ్రీ అవార్డు గ్రహీత భూక్య సోమ్ లాల్ నాయక్ గారు మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ తెలంగాణ చౌరస్తా ఇంటిలో కలిసిన సందర్భంగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత భూక్యా సోమ్ లాల్ నాయక్ గారిని సన్మానించడం జరిగింది... తదనంతరం కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్ లాల్ వ్రాసిన =×ఎజు=హ +=ూజజు అనే పుస్తకాన్ని భూక్య సోమ్ లాల్ నాయక్ మరియు మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ కు అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ టి అసోసియేషన్ కంపెనీ సెక్రటరీ అజ్మీరా శ్రీరామ్ నాయక్ పాల్గొనడం జరిగింది

## జరుపుల మీనాక్షి (అఖిల) మీతేష్ నాయక్ రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, సర్పంచ్ అజ్మీర జైపాల్,





**భూపాలపల్లి జిల్లా ఏప్రిల్ 13 న్యూస్**
భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం స్తంభంపల్లి( పీ.కే) గ్రామంలో జరుపుల సునీత సంపత్ నాయక్ కుమారుడు కోడలు మీనాక్షి (అఖిల )మీతేష్ నాయక్, రిసెప్షన్ లో ముఖ్య నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, గొల్ల బుద్ధారం న్యూ తండా సర్పంచ్ అజ్మీర జైపాల్ నాయక్, లావుడియా విజయ రఘురాం, కల్పన గోపాల్ నాయక్, మమత సంతోష్, అజ్మేరా ఆనందాదేవి రవి నాయక్, హట్కర్ రజిత రాజన్న, పృధ్వి, గోపీనాయక్, నందు నాయక్, ప్రతాప్ నాయక్, జమ్ములాల్, అజ్మీర రామన్న నాయక్, జరుపుల రవి, జరుపుల సరిత రాజు నాయక్, జరుపుల శైల బాయి జోగి నాయక్, ఆశీస్సులతో హట్కర్ జగన్ నాయక్ కవిత, భూక్య రవి నాయక్ ఆంజత, జరుపుల సమ్మయ్య మౌనిక, సందీప్ శారద, జస్వంత్, హర్షిత, శరణ్య, సంకీర్తన, సంజన, పోరిక సరోజన బలరాం నాయక్, జాటోత్ చిన్ని భాయి రాజు నాయక్, పోరిక అర్పిత ఉత్తం నాయక్, సునీత వేణు నాయక్, జరుపుల విజయ ఉమా నాయక్, బన్నీ హెమ్ సింగ్, రజిత రాము, ధన్ సింగ్ నాయక్, అజ్మీర శీను నాయక్, వనిత రాజన్న, చంద్రి, బుర్రి, ప్రేమ్, షోమీ, జ్యోతి, మోతిలాల్, అనిత, ప్రతాప్, చెలియా, వనిత, జరుపుల మీరాబాయి, కవిత, సుజాత, సునీత, మానస, రాజమ్మ, కంసల్య, అరుణ గోవిందు, వాలు నాయక్, సుమ, జగపతి, హాసిలి, క్రైక, గోమిలి, వసంత, మొదలైన ముఖ్య నాయకులు బంధుమిత్రులు పెళ్లి రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు

## జూనియర్ కళాశాల సంచలనం







**హన్మకొండ,ఏప్రిల్13 న్యూస్**
2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో వైబ్రెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సంచలనం సృష్టించినట్లు కళాశాల చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సి. హెచ్. రాజేందర్ రెడ్డి, సంయుక్తంగా వెల్లడించారు. ఈ సందర్భంగా సి.హెచ్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజస్థాన్ రాష్ట్రంలోని కోటా తరహాలో గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో వరంగల్‌లో వైబ్రెంట్ విద్యా సంస్థను స్థాపించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఈ ఫలితాల్లో మొదటి బ్యాచ్ నుంచే అత్యధిక ప్రథమ స్థానాలు సాధించడం ఆనందకరమని పేర్కొన్నారు.ప్రారంభం నుంచి ప్రవేశ పరీక్షలు మరియు ఇంటర్మీడియట్ పరీక్షలకు సమర్థవంతమైన శిక్షణ అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. క్రమబద్ధమైన విద్యా ప్రణాళిక, సరైన విధానాలతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఫలితంగా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు వివరించారు.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో అలపురం రిషికేత్, మలోతు వేమ్న, కంచర్ల పౌర్ణమి తలా 468 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో గుగులోతు అరుంధతి, బనోతు అక్షయ తలా 437 మార్కులు, పెరుక యోగిత 436 మార్కులు సాధించారు. అదేవిధంగా మరో 48 మంది విద్యార్థులు 460కు పైగా మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో 17 మంది విద్యార్థులు 430కు పైగా మార్కులు సాధించారు.రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కండికొండ రంజిత్ కుమార్ 993, పోసల శ్రీ మహోర్త 992, ముసుకు సోనుప్రియ, గోన్ జాహ్నవి తలా 991 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో అక్షర హర్ష 982, కునుసోతు సాయి 981 మార్కులు సాధించారు. అలాగే రెండవ సంవత్సరంలో మరో 14 మంది విద్యార్థులు 985కు పైగా మార్కులు సాధించి ప్రతిభ చాటారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, నిరంతర మార్గదర్శకత్వం, యోగా మరియు ప్రోత్సాహం వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు టి. శేషకుమార్, నిర్వాహక అధిపతి జి. రఘుపతి, సమన్వయకర్త రామ్ గుమ్మి, బోధనా సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం






**మహబూబాబాద్ జిల్లా / తండా ప్రతినిధి:**
స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాజా యూత్ అసోసియేషన్ సమాజ సేవలో ముందంజలో నిలుస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అసోసియేషన్ సభ్యులు సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో సహాయం అందిస్తున్నారు.
అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు, వృద్ధులకు రేషన్ మరియు కిరాణా సరుకులు తెచ్చుకునేందుకు ప్రత్యేక ట్రాన్స్పోర్టేషన్ సదుపాయం కల్పించడం విశేషం. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు.
ఇస్లావత్ రవీందర్ అకాల మరణం అనంతరం వారి కుటుంబానికి రాజా యూత్ అసోసియేషన్ భరోసాగా నిలిచి సుమారు రూ.50,000 ఆర్థిక సహాయం అందించింది. అలాగే వారి 18 నెలల చిన్నారి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.25,000 ఫిక్స్ డిపాజిట్ చేయించడం అభినందనీయమైన చర్యగా నిలిచింది.
ఇక బాధవత్ చరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సందర్భంలో, వారి కుటుంబానికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులను భరించడం ద్వారా అసోసియేషన్ మానవతా విలువలను చాటింది.ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన హనుమాన్ దేవాలయ పూజలను పునఃప్రారంభించి, ప్రతి మంగళవారం మరియు శనివారం పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. పూజారి నియామకం ద్వారా ఆలయ సేవలను నిరంతరం కొనసాగిస్తోంది.గ్రామం/తండాలో ఐక్యత పెంపొందించడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, సమాజంలో బాధ్యతాయుత భావన పెంచడం వంటి కార్యక్రమాలను కూడా అసోసియేషన్ విజయవంతంగా నిర్వహిస్తోంది.మరణించిన కుటుంబాలకు పరామర్శ, అవసరమైన చోట సహాయం, మార్గదర్శకత్వం అందించడం వంటి మానవతా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. అదేవిధంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టపరమైన విషయాల్లో సభ్యులకు సూచనలు అందిస్తున్నారు.
ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,
"మన తండాలో ఉన్న మేధావులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలి. గవర్నమెంట్‌కు చెల్లించే పన్నుల్లో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తే తండా అభివృద్ధికి దోహదం అవుతుంది. ప్రతి ఒక్కరు తమ పుట్టిన నెలలో అయినా కొంత మొత్తాన్ని సమాజ సేవకు కేటాయించాలి" అని సూచించారు.
అసోసియేషన్ కార్యకలాపాల్లో 100 శాతం పారదర్శకత పాటిస్తామని, ప్రతి రూపాయికి పూర్తి లెక్క ఉంటుందని వారు హామీ ఇచ్చారు.
"సేవే మా లక్ష్యం -- సమాజమే మా బలం" అనే నినాదంతో రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది.
?? అసోసియేషన్ నాయకత్వం:
తేజవత్ సురేందర్ -- చీఫ్ అడ్వైసర్
బానోత్ కృష్ణ -- చీఫ్ అడ్వైసర్
తేజవత్ జిత్తు -- యూత్ ప్రెసిడెంట్
బానోత్ వరుణ్ -- వైస్ ప్రెసిడెంట్
బానోత్ విష్ణు -- యూత్ కోఆర్డినేటర్బానోత్ జితేంద్ర ప్రసాద్ -- జనరల్ సెక్రటరీఇస్లావత్ వీరేందర్ -- జాయింట్ సెక్రటరీనవీన్ -- ఆర్గనైజింగ్ సెక్రటరీరమేష్ ఇస్లావత్ -- ట్రెజరర్అడ్వైజర్స్:అజ్మీరాకృష్ణ, తేజవత్ నందుఇతరులు:ఇస్లావత్ నరేష్ -- సోషల్ మీడియా ఇంచార్జ్బానోత్ మనోహర్, బాధవత్ నరేష్ -- కల్చరల్ ఇంచార్జ్

## సంగారెడ్డి 13వ వార్డులో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.




**సంగారెడ్డి, ఏప్రిల్ 13,మన మహతి న్యూస్ :**
ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ బేగర్ వీణా కిరణ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ట్రాఫిక్ ఎస్ ఐ, కొండాపూర్ ఎస్ ఐ సోమేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై పోలీసులు ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించడం, హెల్మెట్ ధరించడం, ఓ మోస్తరు వేగంతో నడపడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కౌన్సిలర్ బేగర్ వీణా కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు మహిళలు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని నిర్వాహకులు తెలిపారు.



# సాయిరాం వాటర్ ప్లాంట్ ను తక్షణమే మూసివేయాలి మహిళా సంఘాల నిరసన








**హనుమకొండ జిల్లా 13 న్యూస్**

శ్రీ సాయిరాం వాటర్ ప్లాంట్ ను తక్షణమే మూసివేయాలి అని మహిళా సంఘాల తో గోపాల్పూర్ రేణుక ఎల్లమ్మ కాలనీ వాసులతో నిరసన కార్యక్రమం పక్కన నవ కాలనీలో శ్రీ సాయిరాం వాటర్ ప్లాంట్ ను కొత్తగా బోరు వేసి ప్రారంభించడం జరిగింది. దీనివల్ల కాలనీలో ఉండేటువంటి 500 కుటుంబాలకు నీటి ఎద్దడి ఏర్పడి బోర్లన్నీ ఎండుకపోతున్న అని వాటర్ ప్లాంట్ కోసం ఏర్పాటు చేసిన బోర్ ని వెంటనే మూసివేయాలని నిరసన చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వి వీరన్న నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాలనీలో ఈ ప్రాంతాన్ని ప్రజలందరూ కష్టపడి స్ట్రీట్ లైట్లు సిసి రోడ్లు ఒక సుందరమైనటువంటి కాలనీగా నిర్మించుకున్నారు కానీ ఈ మధ్యనే వాటర్ ప్లాంట్ పేరుతో బోర్లు వేసి ఈ ప్రాంతం నుండి అన్ని బోర్లను ఎండిపోయే విధంగా చేస్తున్న మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈ వాటర్ ప్లాంట్ ను మూసివేయాలని విజ్ఞప్తి చేశారు సంబంధిత అధికారులు ఏమాత్రం పర్మిషన్ లేని విచ్చలవిడిగా ఇండ్లలో పర్మిషన్ ఎలా ఇస్తారని అందుకు తక్షణమే ఈ బోర్లు మూసి వేయకపోతే ప్రజలంతా మహిళా సంఘా కాలనీ సంఘాలు అభ్యుదయ సంఘాలు పౌర సమాజం స్పందించి పోరాడుతుందని అన్నారు మహిళా సంఘం డివిజన్ నాయకులు సబితా అరుణ పావని గౌతమి పూజ స్రవంతి విజయ సుమతి కవిత రజిత శృతి స్వప్న పద్మ స్వాతి రమ్య మమత ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులు సంతోష్ కాలనీ యూత్ నాయకులు సాగర్ గిరిజన సంఘం జిల్లా నాయకులు రమేష్ నాయక్ పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ.

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**
**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు.**





**సంగారెడ్డి,ఏప్రిల్ 13, మన మహతి న్యూస్** : ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఏకశిల కళాశాలల విజయ ప్రభంజనం







**హన్మకొండ,ఏప్రిల్13 న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఏకశిల జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. కళాశాలల సి కోడ్‌లు 38313, 39237కు చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో అగ్రస్థానాలు సాధించారు.రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి.శ్రీ కావ్య 994 మార్కులు సాధించి ముందంజలో నిలిచింది. టి.యశ్వంత్ 993, అర్షియా 991 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో జి.కళ్యాణి 992, ఈ.అర్చన, బి.శ్రీథమ్ తేజ తలా 990 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో చి.లాస్య, ఏ.రష్మిక తలా 974 మార్కులు సాధించగా, ఎంఈసీ విభాగంలో టి.అశ్విత 988 మార్కులు సాధించింది.

మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి.అలేఖ్య 468 మార్కులు సాధించగా, జె.సువర్ధ 467 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో కె.మనోగ్న 438 మార్కులు సాధించగా, ఎస్.సిద్ధార్థ, వి.విష్ణు తలా 437 మార్కులు, ఆయేషా తప్రీన్ 436 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో జి.అనుహ్య 493 మార్కులు సాధించగా, ఎంఈసీ విభాగంలో డి.రమేష్ 495 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డా.గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, పటిష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, ఒత్తిడి లేని బోధన, సమిష్టి కృషి వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల సహజ నైపుణ్యాలను వెలికితీసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, అన్ని విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించామని పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు ప్రవేశ పరీక్షల్లో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి, యం.జితేందర్ రెడ్డి, ప్రధానాచార్యులు స్వప్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, బోధనా సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు తమ విజయానికి క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధిస్తామని తెలిపారు

# సంగారెడ్డి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఏర్పాట్లు పరిశీలన.






**సంగారెడ్డి, ఏప్రిల్ 13,మన మహతి న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన పనులను మున్సిపల్ అధికారులు పరిశీలించారు.మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ గారు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి గారు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి గారు, టౌన్ సీఐ రాము నాయుడు గారు కలిసి విగ్రహానికి చేపట్టిన రంగుల పనులు, పూల అలంకరణ, గ్రీనరీ మరియు ఇతర సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు తోపాజి వీణ హరీష్ గారు, శ్రీకాంత్ గౌడ్ గారు, మున్సిపల్ సిబ్బంది తదితరులు కూడా పాల్గొన్నారు.రేపు నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి కార్యక్రమం విజయవంతంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- దేవరయాంజాల్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం**
**పాల్గొన్న జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి**





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దేవర యంజాల్ ఏప్రిల్ 13** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్‌పేట్ 300వ డివిజన్ దేవరయాంజాల్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అతిథులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భీమిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులు మామిడ్ల అశోక్ – లావణ్య దంపతులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించుకున్న నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సంక్షేమ పథకాలే ఊపిరిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇలాంటి సంక్షేమ పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

లబ్ధిదారుల ఆనందంసొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు సహకరించిన నాయకులకు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలాసాగర్ అశోక్, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మినారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు నక్క సందీప్ గౌడ్, మాజీ ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, వలందాసు మురళి గౌడ్, నానిగళ్ళ హరిగోపాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిన్నింటి ధర్మారెడ్డి, సుతారిగుడెం దుర్గయ్య, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మిర్యాలకర్ సాయి కుమార్, మోత్కుల మల్లేష్ యాదవ్, రాపని శ్రీనివాస్, ఎల్ ఈరలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకం ఎండ్లైన్ పరీక్షలు విజయవంతంగా ప్రారంభం

**మన మహతి న్యూస్ భద్రాది**



ఉద్దీపకం--2 60 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా, 2026 ఏప్రిల్ 13 మరియు 15వ తేదీలలో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఎండ్లైన్ పరీక్షలు నిర్వహించాలని ప్రాజెక్టు అధికారి ఆదేశించారు.ఆయన సూచనల మేరకు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం వంటి విషయాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఏ సి ఎం ఓ రమేష్ తెలిపారుఈ పరీక్షల ద్వారా విద్యార్థుల ప్రాథమిక స్థాయి, సామర్థ్యాలను మౌఖిక మరియు రాత పద్ధతుల్లో సమగ్రంగా అంచనా వేయడం జరుగుతోంది. పరీక్షల నిర్వహణ కోసం ఉపాధ్యాయులను వేర్వేరు పాఠశాలలకు కేటాయించారు.ఇట్టి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించడానికి , డిప్యూటీ డైరెక్టర్,ఏటిడీఓలు,ఎస్సీఆర్పీలు, తదితర అధికారులు పాల్గొంటున్నారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని ప్రాజెక్టు అధికారి సూచించారు.ఈ క్రమంలో మొదటి రోజు తెలుగు మరియు ఇంగ్లీష్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

# ప్రణాళికప్రజా పాలన -ప్రగతి భాగంలో రోడు భద్రత అంశాలను అవగాహన కార్యక్రమంలో పెద్ద తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉపసర్పంచ్ గుగులోత్ వినోదరవీందర్ నాయక్ పాల్గొన్నారు

**వరంగల్ జిల్లా 13 న్యూస్**




వరంగల్ జిల్లా సంగెం మండలం పెద్ద తండా గ్రామపంచాయతీలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోత్ వినోదరవీందర్ నాయక్ పాల్గొని గ్రామస్తులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల తీవ్రమైన గాయాలు, ప్రాణనష్టం జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు రక్షణ లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని సూచించారు.గ్రామస్తులకు రోడ్డు నియమాలను పాటించడం, వేగాన్ని నియంత్రించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా యువతలో ఈ అలవాట్లు పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూతనంగా గ్రామ సభలో రోడు భాద్రతా కమ్మిటి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమ్మిటి లో జాటోత్ యాకుబ్ గుగులోత్ యాకన్నా శ్రీకాత్ అనిల్ శంకర్ చిన్న రజిత సుజాత అనిత పాల్గొన్నారు పంచాయతీ సెక్రటరీ యాదగిరి ,గ్రామ పోలీస్ శ్రవణ్ శంకర్ వార్డుసభ్యులు గ్రామసిబ్బంది ,గ్రామ పెద్దలు, యువత,మహిళలు పాల్గొన్నారు.సర్పంచ్ గారి సూచనలను గ్రామస్తులు అభినందించారు. రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామస్తులు కోరుకున్నారు.ఈ హెల్మెట్ అవగాహన కార్యక్రమం గ్రామంలో మంచి స్పందన పొందింది. అని గ్రామ ప్రజలు ముఖ్య నాయకులు గ్రామ సర్పంచ్ ను ఉప సర్పంచ్ ను వార్డ్ మెంబర్స్ లను అభినందించారు

## గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోండి. ఎంపీ రేణుక చౌదరి కి విజ్ఞప్తి: కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కల్పనా చౌదరి

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



భద్రాద్రి జిల్లా పర్యటనలో ఉన్న రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షురాలు కల్పనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహన్ని రేణుక చౌదరికి అందించిన అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపి తో జరిపిన భేటీలో జిల్లాలో తమ ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవలు వివరించి క్షేత్ర స్థాయిలో ఉన్న పలు సమస్యలను, రేణుక చౌదరి దృష్టికి తీసుకెళ్లి గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జెడ్పి సీఈవో కాంతమ్మ తో కలిసి అదనపు కలెక్టరు (181) దరఖాస్తులు స్వీకరించారు.





**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జెడ్పి సీఈవో కాంతమ్మ తో కలిసి అదనపు కలెక్టరు (181) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## అధికారి శ్రీ రియాజ్ మరియు ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్చార్జ్తో రబీ 2025-26 కాలానికి సంబంధించి ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించబడింది.





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

ఈ రోజు అదనపు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) వేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శ్రీ డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి చంద్రకళ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీ నాగలింగా చారి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీ రియాజ్ మరియు ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్చార్జ్తో రబీ 2025-26 కాలానికి సంబంధించి ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ గారు మేడ్చల్ జిల్లాలో 15 కొనుగోలు కేంద్రాలను 25 ఏప్రిల్ నుండి ప్రారంభించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మేరకు గన్నీల అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. రైతులు తమ వడ్లను తడి, తాలు మరియు దుమ్ము లేకుండా శుభ్రపరచి, బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలసిందిగా అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అలాగే వరికోత సమయంలో వరి నూర్పిడి యంత్రాల యజమానులతో సమన్వయం చేసుకుని ధాన్యం క్రమపద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఓ ఎస్ ) బాధ్యతాయుతంగా వ్యవహరించి, కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యమవడం వల్ల రైతుల చెల్లింపులు ప్రభావితమవుతున్నందున, ప్రతి ఎంట్రీను అదే రోజు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో నిరంతర సమీక్ష నిర్వహించాలని కూడా తెలిపారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలోపే వారి ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ చేయబడతాయని పేర్కొన్నారు. చివరిగా, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లాకు మరియు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా...

# విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా.హాస్టల్? గదులను విశాలంగా నిర్మించాలి!

- ఇరుకిరుకు గదుల్లో ఎక్కువ మంది ఉంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.
- ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు డిజైన్లు చేయండి.
- తగినంత గాలి, వెలుతురు కూడా ఉండేలాగదుల నిర్మాణం సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- సంగారెడ్డి నియోజకవర్గంలో నూతనంగా నిర్మించనున్న
- హాస్టల్? భవనాల అంశమై రివ్యూ చేసిన జగ్గారెడ్డి, నిర్మల







**సంగారెడ్డి, ఏప్రిల్ 13,మన మహతి న్యూస్ :**

వెలుగు ఆఫీసు ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న బీసీ గర్ల్స్? హాస్టల్? భవనాన్ని పరిశీలించిన జగ్గారెడ్డి.
విశాలమైన గదులు ఉన్నాయని ప్రశంసిస్తూనే.
ఇదే తరహాలో కొత్తవి కట్టాలని అధికారులకు సూచన.
'విద్యార్థిని, విద్యార్థులు ఉండేందుకు నిర్మిస్తున్న హాస్టల్? భవనాలు, అందులో గదులు విశాలంగా నిర్మించాలి. గాలి, వెలుతురు సరిగా లేకుండా, ఇరుకిరుకు గదుల్లో ఎక్కువ మంది ఉంటే ఇబ్బందులు వస్తాయి. విద్యార్థులు కనీసం హాస్టల్? గదిలో కూర్చొని చెస్?, క్యారమ్స్? లాంటి ఆటలు కూడా ఆడుకోలేని పరిస్థితులు తలెత్తుతాయి. నిర్మాణం చేసే క్రమంలో విశాలమైన గదులు ఉండేలా డిజైన్? చేయాల"ని జగ్గారెడ్డి, నిర్మల అధికారులకు సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నూతనంగా హాస్టల్? భవనాలు, అదనపు గదులు నిర్మించాలని నిర్ణయం తీసుకున్న క్రమంలో, వారు ఈ సూచనలు చేశారు.
నేరుగా వెళ్లి.నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించి!
విద్యార్థినీ విద్యార్థుల కోసం నిర్మించనున్న హాస్టల్? గదులు విశాలంగా ఉండాలని సమావేశంలో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సమావేశం ముగియగానే అడిషనల్ కలెక్టరు పాండు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీష్ తదితరులతో కలిసి వెలుగు ఆఫీసు ప్రాంగణానికి వెళ్లారు. అక్కడ ఇప్పటికే నిర్మాణంలో ఉన్న బీసీ గర్ల్స్ హాస్టల్ ను పరిశీలించారు. విద్యార్థినిలు బస చేసే గదులతో పాటు టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్, భవన ప్రాంగణాన్ని ఆయన క్షుణ్?నంగా పరిశీలించారు. ఈ డిజైన్? బాగుందని, విద్యార్థినిలకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులతో అన్నారు.
కొత్త హాస్టల్? భవనాలూ..
ఇదే తరహాలో నిర్మించాలి!
వెలుగు కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న బీసీ గర్ల్స్? హాస్టల్? భవనం తరహాలో సంగారెడ్డి నియోజకవర్గంలో మిగతా హాస్టళ్లూ నిర్మించాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. గదులు విశాలంగా, సౌకర్యవంతంగా ఉండాలని పదే పదే ఆయన అధికారులకు వివరించారు. విద్యార్థులు చదువుకోవడంతో పాటు చెస్?, క్యారమ్స్? లాంటి ఆటలు కూడా ఆడుకునేందుకు ఇబ్బంది రాకుండా ఉండాలన్నారు.

నిధులు విడుదల చేయించాలని..



అవసరమైన నిధులను తాను ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు.
హాస్టల్స్? నిర్మాణంపై..
సంబంధిత అధికారులతో సమావేశం!
సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలు, ఉమెన్స్? డిగ్రీ కాలేజీ, గర్ల్స్? జూనియర్? కాలేజీలకు చుట్టు పక్కల జిల్లాల నుంచి కూడా విద్యార్థులు వస్తుంటారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా హాస్టల్ వసతి లేకపోవడంతో చాలా వరకు అడ్మిషన్లు తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన జగ్గారెడ్డి, నిర్మల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో డిమాండ్? ను దృష్టిలో ఉంచుకొని, అందుకు అనుగుణంగా హాస్టల్? భవనాలు, గదులు నిర్మించాలని వారు సూచించారు. ఈనెల 25 వరకు నిధుల ప్రతిపాదనలు తమకు అందించాలన్నారు.
జగ్గారెడ్డికి దృష్టికి తెచ్చిన అధికారులు!
బీసీ గర్ల్స్? హాస్టల్? నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా, బీసీ వెల్ఫేర్? అధికారి జగదీష్? ఆయన దృష్టికి ఒక విషయాన్ని తీసుకొచ్చారు. ప్రస్తుతం నిర్మిస్తున్న హాస్టల్? భవనానికి మొత్తం రూ. 2. 9కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటి వరకు రూ. 1. 5కోట్ల నిధులు విడుదలయ్యాయన్నారు. మిగతా నిధులు కూడా వేగంగా విడుదలయ్యేలా చూడాలన్నారు. జగ్గారెడ్డి తక్షణమే స్పందించారు. తమ కార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. ఈ విషయమై అతి త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, బీసీ సంక్షేమ విభాగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. బీసీ గర్ల్స్? హాస్టల్? భవనం నిర్మాణం శరవేగంగా పూర్తయ్యేలా అవసరమైన నిధులను విడుదల చేయించేలా చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు.

# వీర శైవ లింగాయత్ భవన్ నిర్మాణానికి అడ్డంకులు తొలగింపు.

- జగ్గారెడ్డి హామీతో ముందడుగు







**సంగారెడ్డి,ఏప్రిల్ 13,మన మహతి న్యూస్** :కంది మండలంలోని కాశిపూర్ గ్రామంలో వీరశైవ లింగాయత్ భవన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగి, పనులకు మార్గం సుగమమైంది. ఈ పరిణామంతో వీరశైవ సమాజంలో ఆనంద వాతావరణం నెలకొంది.

వీరశైవ లింగాయత్ భవన్ కోసం కేటాయించిన ఒక ఎకరా భూమిలో ఈ నెల 20న జరిగే బసవ జయంతి సందర్భంగా బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని సమాచారం. దీంతో నిర్మాణంపై నెలకొన్న అనిశ్చితి తొలగిపోయింది. వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు ఆధ్వర్యంలో ప్రతినిధులు స్థానిక నేత జగ్గారెడ్డిని కలసి సమస్యను వివరించారు. వారి వినతిని శ్రద్ధగా విన్న జగ్గారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, కేటాయించిన భూమిలో వీరశైవ లింగాయత్ భవన్ నిర్మాణానికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

కంది ఎమ్మార్వోకు ఫోన్ చేసి, భూమిని ఎటువంటి ఆటంకాలు లేకుండా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై మళ్లీ ఫిర్యాదులు రావద్దని తహసీల్దార్కు కూడా సూచించారు. సోమవారం నాడు , కంది ఎమ్మార్వోకు బీసీ కార్పొరేషన్ పీడీకి కూడా వీరశైవ సమాజ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వీరశైవ లింగాయత్ భవన్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని వారు కోరారు. జగ్గారెడ్డి ఇచ్చిన హామీతో వీరశైవ సమాజంలో ఆనందం వెల్లివిరిసింది. వీర శై వ లింగయత్ భవన్ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందనే ఆశాభావంతో సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సిహెచ్ బసవరాజ్ పాటిల్, గౌరవ సలహాదారులు వెన్న చక్రీశ్వర్, మరెల్లి అడివప్ప, పన్యాల ప్రభాకర్, బీజేపీ మాజీ కౌన్సిలర్ శేఖర్, మాజీ కౌన్సిలర్ శివుడు, మీడియా ఇంచార్జ్ శరత్ బాబు, యువజన అధ్యక్షులు బుగ్గన్నగారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజి, నియోజకవర్గ అధ్యక్షులు రేవన సిద్దప్ప, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఎద్దుల సంగమేశ్వర్, పట్లోళ్ల అశోక్, నాగేశ్వర్, వినోద్, సతీష్, చందు, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గౌరెగట్టు శారదా, వసంత పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్"

## రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు.

**- సంగారెడ్డి నల్సాబ్‌గడ్డలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**









**సంగారెడ్డి, ఏప్రిల్ 13,మన మహతి న్యూస్ :** "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, సంగారెడ్డి పట్టణంలోని నల్సాబ్‌గడ్డలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ మరియు సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని పేర్కొన్నారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సురక్షిత ప్రయాణం ఎలా చేయాలో వివరించారు. రోడ్లపై పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యువత రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించి సమీప పోలీస్ స్టేషన్ లేదా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించడంతో పాటు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత, సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్‌స్పెక్టర్ రామునాయుడు, గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తంగేళ్ల బీడులో ప్రజలకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో - గుడి కాదు - బడి - కమ్యూనిటీ హాల్ కట్టండి అంటూ

- **ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి!**
- **ఫిర్యాదు చేసిన సామాజికవేత మెహర్ బాబా!**





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.14**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీలో ఉన్న తంగేళ్ల బీడు ఏరియాలో ప్రభుత్వం గతంలో ఆ ఏరియా ప్రజల అవసరతల కోసం కేటాయించిన స్థలాన్ని ఈరోజు కొంతమంది కూటమి నాయకులు ఒక్క హిందూ మతం వారే అక్కడ గుడిని కట్టడం అది న్యాయపరము కాదని
ఆ స్థలములో పడుతున్న గుడి అక్రమ కట్టడాన్ని నిలిపివేసి ఆ స్థలము ఎందుకిచ్చారు ముందు అధికారులు తేల్చాలని తెలిసిన తర్వాత ఆ స్థలంలో ఆ ఏరియా ప్రజలకు పనికొచ్చేటువంటి ఒక కమ్యూనిటీ హాల్ అదేవిధంగా ఆ ఏరియా పిల్లలు చదువు లేక కిలోమీటర్ దూరం వెళుతూ ఉన్నారు ఆ పిల్లల కోసం ఎలిమెంటరీ నుండి 5వ తరగతి వరకు ఒక చిన్న పాఠశాల కట్టించే విధముగా ఈ మంచి కూటమి ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని ఈరోజు తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజనల్ మెజిస్ట్రేట్ వారికి వినతి ప్రియాదిను అందించిన.ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత,మెహర్ బాబా ఈ విషయంపై రెవెన్యూ,నగర పంచాయతీ,ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ కట్టడాలను ఆపకపోతే రానున్న రోజుల్లో ఈ మంచి కూటమి ప్రభుత్వంలో పై ఉన్నత అధికారులతో మీకు వేటు తప్పదని. ఈ విషయంలో అధికారులు తప్పిదం చేస్తున్నారని మీ అంతరత్మలను పరీక్షించుకొని కొంతమంది నాయకులకు మీరు తొత్తులుగా పనిచేస్తున్నారని పేద ప్రజలు అనుభవించవలసినటువంటి స్థలాలను కొంతమంది నాయకులకు దోచి పెట్టేది మీలాంటి అధికారులేనని మీలాంటి వారికి ఈ మంచి కూటమి ప్రభుత్వంలో పై ఉన్నత అధికారులతో వేటు తప్పనిసరిగా మీపై పడుతుందని ఈ సందర్భంగా ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత, మెహర్ బాబా తెలిపారు కొంతమంది నాయకులు ప్రశ్నిస్తున్నానని రౌడీ షీటర్ లను, బ్లాక్ మెయిలర్లను,నన్ను చంపుటకు నా మీదకు ప్లాన్లు కూడా వేస్తున్నారని. కూడా నాకు తెలుసు ఇప్పటికే రెవెన్యూ డివిజనల్,తాసిల్దార్,పోలీస్ డిపార్ట్మెంట్ లకి ఫిర్యాదు చేశానని మెహర్ బాబా తెలిపారు.

# వానాకాలానికి ముందే సింగూర్ డ్యాం పనులు పూర్తి చేయాలి.మంత్రి దామోదర్ రాజనర్సింహ

**- పనుల్లో రాజీ లేదు గడువులోపు పూర్తి చేయాలి.**









**సంగారెడ్డి, ఏప్రిల్ 13,మన మహతి న్యూస్ :** వానాకాలం ప్రారంభమయ్యేలోపు సింగూర్ డ్యాం మరమ్మత్తులు పూర్తి చేయాలని, నీటి నిల్వకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం పుల్కల్ మండలంలో సింగూర్ డ్యాం మరమ్మత్తులు, సింగూర్ కాలువల లైనింగ్ పనులను వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి,ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పనులలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి స్పష్టంగా ఆదేశించారు. బస్వాపూర్ కాలువ లైనింగ్ పనులను కూడా పరిశీలించిన మంత్రి, నీటి పారుదలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. సింగూర్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్ మధ్యలో ఐలాండ్ అభివృద్ధి, టూరిజం పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పుల్కల్ మండలంలోని బస్వాపూర్‌లో 31 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను మంత్రి పరిశీలించారు. సుమారు రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థ పనులను వేగవంతం చేసి, వచ్చే విద్యాసంవత్సరానికి ముందుగానే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు కలెక్టర్ పాండు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరింగ్ అధికారిని రాజమ్మ, డిఈఈ జై భీమ్, డిప్యూటీఈఈ ఈ నాగరాజు, టీ ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి డీఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజు, ఏఈ మల్లప్ప, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో అమరావతి హాస్పిటల్ ముందు ధర్నా చేపట్టిన హాస్పిటల్ స్టాఫ్

**తమకు గత,6 - నెలలుగా జీతాలు ఇవ్వటం లేదని బాధ్యతలు ఆందోళన!**

**ఎమ్మెల్యే-ఎంపీ- లోకేష్ కు చెప్పుకున్న నాకు ఇబ్బంది లేదు అంటున్న దేవదత్!**





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.14**
తిరువూరులోని అమరావతి హాస్పిటల్ వద్ద ధర్నా చేపట్టిన హాస్పిటల్ స్టాఫ్.
తమకు గత 6.నెలలుగా జీతాలివ్వడం లేదని బాధితుల ఆందోళన.హాస్పిటల్ యాజమాన్య భాగస్వామి అయిన టిడిపి రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ అడిగిన సిబ్బంది.మనం వ్యక్తిగతంగా మాట్లాడుకున్న సంభాషణను మీడియాకు లిక్ చేసిన వారెవరో నాకు తెలియాలి.మీడియాకు ఎక్కి పరువు తీస్తే మీడియా వాళ్లేమైనా జీతాలు ఇస్తారా? దేవదత్.
ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రి లోకేష్ కు చెప్పుకున్న నాకు ఇబ్బంది లేదంటూ లేదన్న శవాల దేవదత్.
మాకు ఒక్కరికి 60.వేలు వరకు రావాలని కుటుంబ పోషణ, ఫీజులు భారంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని బాధితుల ఆవేదన

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - "అరైవ్ అలైవ్"

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు.

**రోడ్డు భద్రతపై జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, గ్రామ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు.**

**జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో రోడ్డు మరమత్తు పనులు.**

**ఆరూర్ గ్రామంలో రోడ్డు సేఫ్టీ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**








**సంగారెడ్డి, ఏప్రిల్ 13,మన మహతి న్యూస్ :** "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళికలో భాగంగా, 1వ రోజు (ఏప్రిల్ 13): రోడ్డు భద్రతపై జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలలో గ్రామ సభలు, గ్రామ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సదాశివపేట మండలం, ఆరూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "అరైవ్ అలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను ఘనీయంగా తగ్గించి, ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో "అరైవ్ అలైవ్" రోడ్డు సేఫ్టీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీలు ఆయా గ్రామాలలో గల రోడ్డు ప్రమాదాలకు కారణమౌతున్న సమస్యలను అధకారుల దృష్టికి తీసుకురావడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి జిల్లా పోలీసు శాఖ ఏళ్లవేళల కృషి చేస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరిస్తూ.., రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తిని కోల్పోతే ఆ వ్యక్తిపై ఆదార పడిన కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నుండి ఏవిధంగా బయట పాడాలని, ఎలా సురక్షిత ప్రయాణాలు చేయాలని డిఫెన్సివ్ డ్రైవ్ మెలకువలపై అవగాహ కల్పించారు. చిన్నారులు తమ తల్లిదండ్రులు బయటికి వెళ్లేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా గుర్తు చేయాలని అన్నారు. వాహణదారులు ఎట్టి పరిస్థితులలోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డులపై పాదచారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. యువత రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించి, సమీప పోలీసు స్టేషన్ లేదా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందిచాలని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని హాస్పిటల్ కు తరిలించేలా చూడాలని అన్నారు. రోడ్డు సేఫ్టీ అవగాహన కల్పించే స్టికర్ లను ఎస్పీ గారు స్వయంగా ఆటోకు అతికించారు. అదే విధంగా అయ్యా గ్రామాలలో జిల్లా పోలీసులు, రోడ్డు భద్రత కమిటీల ఆద్వర్యంలో రోడ్డు మరమత్తు పనులను చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, సదాశివపేట ఇన్స్పెక్టర్ వెంకటేశ్, ఎంఆర్ఓ హరిప్రసాద్, డాక్టర్ పరశురామ్, మోటార్ హేహికల్ ఎస్ఐ శిరీష, గ్రామ స్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిని నాకు ఇప్పించండి మహాప్రభో - అంటూ రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని ఆశ్రయించిన

**వృద్ధాప్య - వితంతు - పేద దళిత మహిళ మనోహర!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.14** నా భూములు నాకు తిరిగి ఇప్పించండి మహాప్రభు అంటూ తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని ఆశ్రయించిన గంపలగూడెం మండలం కనుమూరు గ్రామ వృద్ధాప్య.వితంతు.దళిత పేద మహిళ మనోహర. నా భర్త నేను చెట్టు.పుట్టలను కొట్టుకుంటే ప్రభుత్వం వారు నా భర్త పేరు పేరుపై ఒక ఎకరం 1:38 సెంట్లు భూమికి ఆన్లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చారు నా భర్త పితురుల భూమి కొట్టే నాగేశ్వరరావు కుటుంబానికి అమ్మితే వీఆర్వో తాసిల్దార్ కలిసి నా భూమిని నాకు కాకుండా చేశారు ప్రభుత్వం స్పందించి ఈ దళిత పేదరాలనైన భూమిని నాకు తిరిగి అప్పగించాలని ఈరోజు తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆశ్రయించి ఫిర్యాదును అందించిన కనుమూరు గ్రామ కాపరస్తురాలు దోమందుల మనోహర.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com